


# కథ కంచికి

బుజ్జిపెద్ది లక్ష్మీనాథ్

గలా గలా నవ్వింది మంజుల. కారు సడన్ బ్రేక్ పడింది. మంజుల నవ్వువల్ల కాదు—ఎదురుగావచ్చే పసిడినవ్వుల బాలుని వల్ల.

కారు బాక్ సీటులో మంజుల, మరియు ఆమె దైవం—అంటే— ధైర్యంగా—చొరవగా—ఎవర్నీ లెక్కచేయకుండా — సంగీత లయబద్ధంగా — గందరగోళ మంత్రాల మధ్య వింత సవ్వడుల పట్టుబట్టల సమీపాన — నమ్మయిచేసిన సిగరెట్లు కాల్చే పెద్దమనుష్యుల సాక్ష్యాన — మంజుల స్వగృహమందు — ఆమె తల్లిదండ్రుల ఎదుట—ఆమె మెళ్లో పుస్తెకట్టిన భర్త మోహన్ — యీ యిద్దరు మాత్రం వున్నారు.

ఆ కారు అనబడే నాల్గుచక్రాల టాక్సీ చవగ్గా దొరకడంవల్ల — ఆ డ్రయివరు యింగ్లీషులో మాట్లాడ్డంవల్ల — అందులో కంచికి ప్రయాణం అయ్యారు ఆ నవదంపతులు. మద్రాసు వుడ్‌లాండ్స్‌నుండీ కారు కంచికి చేరేలోపల కాలక్షేపానికి—విక్రమార్కునికి భేతాళుడు చెప్పినట్టు—ఏదేనా కథ చెప్పమంది—కోరింది మంజుల—డ్రైవర్నికాదు, తన పతి దైవాన్ని!

'కారు కంచికి వెళ్లకముందు ఎలా చెప్పేది ? కంచి చేరాకా శ్రీ శ్రీ గారు చెప్పినట్టు అక్కడ ఎన్నో కథలు దొరుకుతాయి. అక్కడ ఓ రెండు కథలు తాజాగా వున్నవి— సరసమైనవి—జేబులో వేసుకుని చెప్తాను' అన్నాడు మోహన్‌రావు.

చేదుమందు తిన్న పేషెంటులా పెట్టింది వధువు ఫేసు !

'ఫోజు మార్చు బాబూ — లేకపోతే నీ యీ ఫోజులోని అందాన్కి విడాకులు యిచ్చేయాల్సి వస్తుంది.'

మంజుల మళ్లా గలగలా నవ్వింది. స్పీడుగా పోతున్న టాక్సీ యింకా స్పీడుగా పోయింది. మోహన్ ముందుకు చూశాడు. డ్రైవరు స్టీరింగు ముందున్న అద్దాన్ని క్రిందకు దించాడు. 'థాంక్యూ' అన్నాడు మోహన్‌రావు.

మంజుల ఒడిలో తల ఆన్చాడు. ఏటవాలుగా పడుకున్నాడు ముద్దుపుగా మోహన్ తలలోకి చేతులు పోనిచ్చింది మంజుల.

'కథ చెప్పనా మంజూ!' అన్నాడు.

'ఊఁ!' అంది లోయర్ పెదిమను అప్పర్ పెదిమతో నొక్కుతూ.

'అనగా—అనగా—మరి నువ్వు మధ్యలో ప్రశ్నలు వేయకూడదు.'

'అలా అవుతే బావుండదు'

'అయితే అనవసర ప్రశ్నలు వేయకూడదు.'

మంజుల కొంటెగా కొట్టింది తల మీద—'అనవసర ప్రశ్న లెందుకువేస్తాను. అయినా నాకు అవసరమైనది మీకు అనవసర మవచ్చు—వైస్ వెర్సా!'

'అయితే అయిదు నిమిషాలకు ఒక్క ప్రశ్నే వేయాలి' మోహన్ షరతు పెట్టాడు.

'హెన్రీ సేండజ్ ప్రకారమా ? ప్రెస్సు ప్రకారమా ?'

డ్రైవరు తనలో నవ్వుకుంటున్నాడు. ఇదేమీ గమనించే స్థితిలో లేరు బాక్‌సీట్ లవర్స్.

'అయితే ఐదు నిముషాల కోసారి నేను నీ చెంపమీద ముద్దుపెట్టుకుంటాను అపుడు నువ్వు ప్రశ్నవేయొచ్చు — ఏమం

టాప్ ?'

'ఏమిటీ మీ శౌడీ వేషాలు?' బుంగ మూతితో ప్రశ్నించింది మంజుల.

'శౌడీ వేషాలా? అవును మరి— అవి వేయమనే మీ పెద్దలు— మా పెద్దలు ఓ సుముహూర్తాన శాసించారు మన యిరువురిని'

'అదికాదు ప్రతీ ఐదునిముషాలకు నేను మీ తలమీద ఒక వెంట్రుక తీస్తుంటాను. అపుడు మీరు కథ ఆపాలి. నేను ప్రశ్న వేస్తుంటాను.'

'శ్రీ మద్రామణ గోవిందా—హ—కథ పూర్తయేసరికి — తిరుపతి వెళ్లనక్కర లేకుండానే...'

గలగలా నవ్వింది మంజుల. చాలానవ్వింది. ముందుకూ—వెనక్కూ వూగుతూ నవ్వింది. ఆపుకోలేకపోతున్నాది. ఎంతో నవ్వింది—ఆమె అలా నవ్వుతూ—ముందుకూ వెనక్కూ వూగుతూవుంటే— ఆమెఒడిలో తలపెట్టి ఆమె ముఖంవేపు చూస్తున్న మోహన్‌కు అమృతం దగ్గరగా వస్తూ — దూరంగా కదుల్తున్నట్టనిపించింది.

ఒక కిళ్లీకొట్టుదగ్గర కారు అనబడే ఆ బండి ఆగింది. బాక్‌సీట్ లవర్స్ యిద్దరూ మూడు డ్రింకులు త్రాగారు. ముందు చెరొహాటి త్రాగారు—దాహం జోరుగా వుండడంవల్ల! తర్వాత ఆనందంగా ఒకరిపెదిమల రుచి మరొకరు చూడాలని ఒకే గ్లాసులోని డ్రింకును యిద్దరూ త్రాగారు—

కారు నడుస్తున్నాది. ఒక్క పెట్రోలు వల్లే ఆకారు నడుస్తున్నాదంటే అది వట్టి అబద్ధం. ఆ ఓనర్ అదృష్టం కూడా కొంచెం కలియడంవల్ల ఆ ఓల్డ్ కారు నడుస్తున్నాది.

'పతిదైవమా?' అంది మంజుల.

'అలా పిలవకు మంజూ—నాకు వెగటు!' అన్నాడు మోహన్.

'ఏం మీరు నాకు పతికారా? యిహ లోకదైవం కారా?'

'కారూ కాదు లారీకాదు నువ్వు అలా పిలుస్తుంటే నాకు ఏదో అరవసినిమా తెలుగు డబ్బింగ్ పేరులా వుంది'

'సరే పిలవనులెండి. కథ ప్రారంభించండిహ' ఊహూరు మోహన్‌ఒడిలో మంజుల తల ఆన్చింది.

'అనగా—అనగా—'

'మరి ప్రశ్నల విషయం?'

'అవును— ఏం చేద్దాం—పోనీ ఓపని చెయ్యి నువ్వు ప్రశ్నలు వేస్తుండు నేను ఐదునిముషాల కోసారి కథ చెపుతుంటాను— ఏం?' అన్నాడు మోహన్ చిరునవ్వుతో.

గలగలా నవ్వింది మంజుల, బలేనవ్వింది. యింత అందంగా మాట్లాడేవాడు తన

## వేంకటరమణ సాహిత్య పదావళి-4.

# రు. 2300 గెలుపొందండి

**ముగింపు తేది 19-9-69**

(భారత సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి నిర్వహించబడుతున్న సాహిత్య పోటీ)

ఆల్‌కరెక్టు రూ. 1200, ఒక తప్పుకు రూ. 600, రెండు తప్పులకు రూ. 300, మూడు తప్పులకు రూ. 200

సూచన: ఆధారముల సహాయంతో మీరు కాదనుకొనే పదమును కొట్టివేయండి.

| | ① రు/ | | ② రు/ | | ③ రు/ | | ఉచిత కూపను | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | మంచి | సుఖం | మంచి | సుఖం | మంచి | సుఖం | మంచి | సుఖం |
| 2 | ఆత్మసంఘర్షణ | ఈర్ష్య | ఆత్మసంఘర్షణ | ఈర్ష్య | ఆత్మసంఘర్షణ | ఈర్ష్య | ఆత్మసంఘర్షణ | ఈర్ష్య |
| 3 | అసంభవం | అసాధ్యం | అసంభవం | అసాధ్యం | అసంభవం | అసాధ్యం | అసంభవం | అసాధ్యం |
| 4 | ప్రేయసి | భార్య | ప్రేయసి | భార్య | ప్రేయసి | భార్య | ప్రేయసి | భార్య |
| 5 | కష్టాల్ని | బాధల్ని | కష్టాల్ని | బాధల్ని | కష్టాల్ని | బాధల్ని | కష్టాల్ని | బాధల్ని |
| 6 | సుఖం | ఆనందం | సుఖం | ఆనందం | సుఖం | ఆనందం | సుఖం | ఆనందం |
| 7 | జీవుడు | మానవుడు | జీవుడు | మానవుడు | జీవుడు | మానవుడు | జీవుడు | మానవుడు |
| 8 | ఆత్మాను | అంతర్గతాను | ఆత్మాను | అంతర్గతాను | ఆత్మాను | అంతర్గతాను | ఆత్మాను | అంతర్గతాను |
| 9 | ఉద్రేకం | ఆవేశం | ఉద్రేకం | ఆవేశం | ఉద్రేకం | ఆవేశం | ఉద్రేకం | ఆవేశం |
| 10 | నష్ట | కష్ట | నష్ట | కష్ట | నష్ట | కష్ట | నష్ట | కష్ట |
| 11 | బ్రహ్మలిఖితము | దైవాధీనము | బ్రహ్మలిఖితము | దైవాధీనము | బ్రహ్మలిఖితము | దైవాధీనము | బ్రహ్మలిఖితము | దైవాధీనము |
| 12 | మరబొమ్మలు | నిమిత్తమాత్రులు | మరబొమ్మలు | నిమిత్తమాత్రులు | మరబొమ్మలు | నిమిత్తమాత్రులు | మరబొమ్మలు | నిమిత్తమాత్రులు |

మొత్తి మూడు కూపనులు పూర్తిచేసిన వారికి నాలుగవ కూపను ఉచితము — VRSP-4

ఈ నిబంధనలకు బద్ధుడనై పోటిలో పాల్గొనుచున్నాను.

పేరు........................................

అడ్రసు........................................

ముఖ్య నిబంధనలు: (1) ఆధారములు భారతీయ రచయితల పుస్తకమునుండి తీసికొనబడినవి. రచయిత తన పుస్తకములో వాడినపదమే సరియైనది. (2) కూపను ఒక్కింటికి ఒక రూపాయి ప్రవేశరుసుము M.O. ద్వారాగాని, క్రాస్‌చేయని I.P.O. ద్వారాగాని నగదు రూపముగాగాని పంపించవలెను. కూపనుతో M.O. రశీదు జతపర్చవలెను. (3) విజేతల పట్టికకు 15 పై.ల పోస్టేజి పంపించవలెను. (4) ఒకరు ఎన్ని కూపనులైనను పంపించవచ్చును. మీ కూపనులు ముగింపు తేదీ నాడుకూడ ఎక్స్‌ప్రెస్ పోస్టుద్వారా పంపవచ్చును.

అడ్రసు: మేనేజరు, **వేంకటరమణ సాహిత్య పదావళి, వరంగల్-2.** (A.P)

పదావళి 3 కి సొల్యూషన్:— ప్రపంచం, ప్రేమంటే, త్యాగాలు, ఆలుమగలు, ఆలోచనలు, శీలం, త్యాగమూర్తులు, వింత, నిస్సహాయులు, ధర్మ, ప్రపంచం, ముఖ్యంగా.

### ఆధారములు

(1) బ్రతుకులో ఎవరైనా తప్పుదారి తొక్కటానికి కారణం మంచి దారిలో ఉన్న మంచి/సుఖం తెలియకపోవటమే. (2) ఆడదాని కంటే మగవాడే వెయ్యిరెట్లు యెక్కువ ఆత్మసంఘర్షణ/ఈర్ష్యతో బాధపడతాడు. (3) నేటి సాంఘిక పరిస్థితుల్లో స్త్రీ పునర్వివాహం సులభం కాకున్నా అసంభవం/అసాధ్యం మాత్రం కాదు. (4) అనుభవం వంటి గురువూ, ఊహాసుందరి వంటి ప్రేయసి/భార్యా లేరు. (5) సానుభూతి చూపేవారున్నప్పుడు కష్టాల్ని/బాధల్ని భరించటం అంత కష్టం కాదు. (6) ప్రభువుగా రాజముద్రిక చేతపట్టడం కన్నా రైతుగా కాయకష్టం చేసి జీవించడంలో సుఖం/ఆనందం ఉంది. (7) జీవితం ఓ అనుభవం! అనుభవాల సామూహికానుభవం! ఆ అనుభవం కోసమే ఈ రంగస్థలం మీద అడుగుపెట్టాడు జీవుడు/మానవుడు. (8) మమతలకు క్రియాపరత కలిగించలేని వాడు ఆత్మాను/అంతర్గతానుబంధాన్ని పునీతభావ సంపదగా మార్చలేడా మానవుడు. (9) శరీరంతో సత్తువ తక్కువైతే కలిగే ఉద్రేకం/ఆవేశం గ్రుడ్డిది. (10) అనవసరంగా బడాయి బతుకులకు పోయి జీవితాలు నష్ట/కష్ట పెట్టుకోవడం ఎందుకూ. (11) బ్రతుకు బ్రహ్మలిఖితము/దైవాధీనము. చావు లేకుండ యముని చేత వరము గొనివచ్చువా రెవ్వరైన గలరా! (12) సర్వమును కాపాడువాడు సర్వేశ్వరుడు. మానవులు మరబొమ్మలు/నిమిత్తమాత్రులు.

దెత్తైనవే గర్వంతో' యింకా నవ్వింది. ఆమె అంతయిదిగా నవ్వుతుంటే నివురు గప్పిన నిప్పులావుండే ఆమె అందాలు గ్రాఫ్‌లోని రైజ్ అండ్ ఫాల్‌లా అవుతు న్నాయి. ఆవేశం అణుచుకోలేని మోహన్ ఏదో చెయ్యబోయాడు. డ్రైవరు కారు హారనుతో సర్దుకున్నాడు. తన రెండు చేతుల్తో మంజుల ముఖాన్ని గట్టిగా అదిమాడు. మంజుల తనచేతి నొకదాన్ని అతని వీపుమీద అన్చి—మరొక చేతితో అతని గుండెలపై బటన్స్‌ని తిప్పు తున్నది.


కావలెను

నెలకు రు. 650 జీతము లేక చక్కని కమిషన్ పద్ధతిమీద జపాన్ ఆర్టు చీరలు, టెరిలిన్ సూటింగులు, రెడీమేడ్ ఉడుపులు, నైలాన్ సాక్సు, వైన్ వగైరాలకు ఆర్డరు పొందుటకు సేల్సుమెన్ కావలెను. శాంపి ల్సుకు వెంటనే వ్రాయ గోరడమైనది.

ARVIND AGENCIES (5)
Post Box 1408, Delhi-6.

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్



"బ్రా బ్రా"
హామీతో
3 బ్యాండ్, ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను నెలకు రు. 5/- వంతున చెల్లించే పద్ధతిన పొందండి. ప్రతి గ్రామమునకు, నగరమునకు పంపగలము. నేడే వ్రాయండి:

HIND AGENCIES (67)
Kolhapur Road, Delhi-7.

ఎలెక్ట్రిక్ & రేడియో
ఇంజనీరింగ్ కోర్సు

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్, అసెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్ వైజరీ, వైరింగ్ వగైరాలకు సమగ్రమైన గైడ్ (800 బొమ్మలు గలది). రు. 12-50. వి. పి. పోస్టేజి రు. 2.

SULEKHA BOOK DEPOT
(E) ALIGARH.


# కథ కంచికి

'మంజులా! పెళ్ళికాకముందు......

'అదేం కుదరదు మంజూపతీ—మాట మార్చక కథ చెప్పుము' నవ్వుతూ అంది మంజుల—మోహన్‌సతి!

నవ్వుతూ ప్రారంభించాడు మోహన్ కథను.

'అనగా—అనగా—'

మంజుల చెవులు మూసుకుంది.

'ఏం ?' అన్నాడు భర్త.

'అవును' అంది భార్య.

'అంటే?' మళ్ళీ అన్నాడు భర్త.

'నేను వినను' అంది భార్య.

మోహన్‌కు యిదేమీ అర్థంకాలేదు.

'యిందాకటినుండి కథ చెప్పమని అడు గుతూ యిపుడు వద్దంటావా ?'

'ముందు ప్రశ్నవిషయం తేల్చండే!'

'అహా—తెలంగాణా గొడవలా వదలటం లేదేమిటి ? పోనీ నీకు ఎపుడు ఎలా అడ్డు తగలాలంటే తగుల—నేనేం అడ్డుపెట్టను సరేనా ?'

'అడ్డు తగలడం అనకండి మహా శయా! కథలో సమస్యలావుండే...'

'అంత—సమస్యలావుండే కథ చెప్పను. లైట్‌గా—చిన్నగా—'

'అయితే చెప్పండి.'

ఈసారి యిద్దరూ ఆపోజిట్ డైరక్షనులో పడుకున్నారు. ఒకరి ముఖంలోకి ఒకరు చూసుకుంటున్నారు.

'మంజూ నీ సిగ్గంతా ఏమిటయింది'?

'సిగ్గా? ఎందుకు?'

'నేను రౌడీ వేషాలువేస్తే సిగ్గనే దానివి.'

'అదా—పెళ్ళిలో మన మధ్య తెర కట్టారు గుర్తుందా?—అప్పటివరకువుంది. ఆతెర తొలగ్గానే—సిగ్గుకూడా బండెక్కేసింది.

'అలాగా—అయితే మరి ఆవేళ రాత్రి పడినదేమిటి? సిగ్గుకాదా? సిరులా?'

'పొండి—మీరు, మీ రౌడీవేషాలు.'

మళ్ళీ ముందుకొచ్చింది మంజుభాష! లేచి కూర్చుంది మంజుల—పమిట సర్దుకుంటూ. మోహన్‌కూడా లేచి కూర్చు న్నాడు. డ్రైవరు తిన్నగా డ్రైవ్ చేసుకుంటూపోతున్నాడు.

'మంజూ! ఏమిటలా కూర్చున్నావ్?'

'నేను మీతో మాట్లాడను.'

'పోనీ పాటలు పాడు. సినిమాల ఆనందాన్కి, విచారాన్కి—ప్రశ్నకి జవాబుకి అన్నింటికి పాటలు పాడొచ్చు.'

'ఊహూఁ—అసలు నోరు మెదపను' చేతితో నోరు మూసుకుంది.

'ఫరవాలేదు—ఊఁ ఐడియా—'అంటూ దగ్గరగా జరిగాడు.

'ఏమిటి?' మంజుల క్వొశ్చనించింది.

'కాగితం పెన్ను యిస్తాను, వ్రాసి యియ్యి. మాట్లాడకు.'

'నథింగ్ డూయింగ్!' నవ్వుతూ అంది మంజుల.

మోహన్ ఆలోచనల్లోపడ్డాడు.

'అసలు ప్రశ్న మరిచాను. నీ పెం... రరీ ఆగ్రహానటనకు బేస్ ఏమిటో?'

'బేసిన్ బ్రిడ్జి!'

'అదేమిటి?'

'అలాంటి వంతెనలు... మాట పెంచుతున్నారు తప్ప అసలు కథ చెప్పడంలేదు.'

'అదాసంగతి. అయితే చెప్పేస్తాను విను' గొంతు సరు కున్నాడు.

'స్టాప్!' చేయెత్తింది మంజుల మోహన్ నుద్దేశించి.

టాక్సీ సడన్‌గా ఆగిపోయింది.

'ఏం ఆపావు' మోహన్ అడిగాడ డ్రైవర్ని యింగ్లీషులో.

'స్టాప్ అన్నారు మీరు' అన్నాడు సారథి మన పూర్వపరిపాలికుల భాషలోనే!

మంజుల గలగల నవ్వింది.

మోహన్ డ్రైవర్ని సమాధానపరిచి బండి పోనిమ్మన్నాడు.

'ఎందుకు మంజూ—స్టాప్ అని ట్రాఫిక్ పోలీసులా చెయ్యెత్తి నాకథ నాపావు.'

'మీకథకు కొన్ని నిబంధనలువుంటాయి మర్చిపోరాదు.'

'ఏమిటో అవి?'

'వినండి చెబుతున్నా—అవి మీ స్వంత రచనైవుండాలి. దేనికి అనుకరణ కాని— అనుసరణ కాని అయివుండకూడదు. కథ తెలుగువారికి సంబంధించినదైవుండాలి.'

'ఇంకా' అన్నాడు కథ చెప్పేవాడు.

'ఊఁ-మరచాను. ముఖ్యమైన నిబంధన, ఏ నిబంధనను సడలించిన—సడలించ వచ్చునుగాని—యిదిమాత్రం ఏపరిస్థితు

లోనూ—తెలంగాణా సెపరేషన్ నిజ మయినా సరే—నో!'

'ఏమిటబ్బా అంతటి ప్రత్యేకత — ఏమిటా నిబంధన?'

'అసభ్యరచనలై వుండరాదు. అశ్లీలత గోచరించరాదు.'

నవ్వుతూ అన్నాడు మోహన్ 'అటులనే మరొక్క షరతు విస్మరించారు తగినన్ని తపాలాబిళ్ళలుగల......'

'ఆ రూల్ వేవ్ చేస్తున్నాం—ఇక కథ వోకల్ కాబట్టి.'

'సరే—ఇహ ప్రారంభించవచ్చా—యింకా ఏమన్నా ట్రాఫిక్ రూల్సువున్నాయా?'

'ప్రస్తుతానికి యివే. షరా: సమయానుకూలముగా నిబంధనలు చేర్చబడు

ఒకడజను యింత చక్కని ఫోటోలు తీయండి




...కెమెరా కొన్న రోజునే Agfa

క్లిక్ III మొదలు పెట్టుటకు శ్రేష్ఠము వదల పెట్టుట కష్టము!

- గురిపెట్టి క్లిక్ చెయ్యండి. చిక్కు పెట్టే సాధనా లేమీ లేవు. పొరపాట్లు చేసే అవకాశంలేదు.
- 120 సైజు రోలు ఫిల్ముమీద 12 పెద్ద (6×6 సెం.మీ.) ఫోటోలు తీయవచ్చు.
- ఎవరెడీ కేసు పోర్ట్రెయిట్ లెన్సు, యింకా ఫ్లాష్ గన్ అవసరంగా కొనుక్కోవచ్చు.

అగ్ఫా పర్యవేక్షణ క్రింద తయారుచేయువారు : ది న్యూ ఇండియా ఇండస్ట్రీస్ లిమిటెడ్, బరోడా.

దేశానికంతా డిస్ట్రిబ్యూటరు :
ఆగ్ఫా-గెవర్టు ఇండియా లిమిటెడ్
బొంబాయి • న్యూఢిల్లీ • కలకత్తా • మద్రాసు

CMAG-117.203



For sparkling ఎన్‌లార్జ్‌మెంట్లకు అగ్ఫా ఫోటోపేపర్లు మాత్రమే కావాలని అడగండి.

తుండును. వాదన విషయాల్లో చివరి నిర్ణయం మన ప్రధానమంత్రి జాతి వారిదే!'

'ఇన్ని షరతులు ఒప్పుకుని కథ చెప్పక పోతేనేం ? నేను చెప్పను' మోహన్ అటు తిరిగాడు.

'మానీండి—నాకేం — నేను మాట్లాడను' యిటు తిరిగింది మంజుల.

'ఎవడిక్కావాలి నీ మాటలు? మాటలు లేకుండా అవసరాలు తీరకపోతేకదా బాధ'

'అబ్బ ఆశే! అదేం కుదరదు యిదిగో యిది మాక్‌మోహన్ లైన్. మీరు యిది దాటి రాకూడదు.' పీటు మీద వేలితో రాస్తూ—కళ్లతో అల్లరిచేస్తూ—పెదాలపై నవ్వులను - చెక్కిళ్లపై కెంపులు సృష్టిస్తూ—అంది మంజుల.

లైన్ దాటాడు మోహన్. అగ్రెసర్‌గా కాదు—సంధికి ఒప్పుకుని. 'అయితే కథ చెప్తాను' యిటు తిరిగాడు మోహన్.

'ఊఁ చెప్పండి' యిటు తిరిగింది మంజుల.

మోహన్ తదేకంగా తనవేపే చూస్తుంటే 'ఏమిటలా చిల్లంగి పెట్టే వానిలా అలా చూస్తున్నారు' అన్నది మంజుల.

'మంజూ! దైవం నిర్లక్ష్యంగా ఒక అందమైన సంపెంగను విసిరివేస్తే అది వచ్చి నీ పెదిమలపైన, నీ నయనాల దిగువ ఎలా స్థిరపడిపోయిందా అని చూస్తున్నా!'

'కవిగారూ! తమర్ని కోరింది నన్ను స్తుతించమని కాదు. కథను చెప్పమని!'

'అలాగే!' గొంతు సర్దుకున్నాడు మోహన్—'అనగా—అనగా—'

'స్టాప్!' అనబోయి 'బష్!' అంది మంజుల.

'ఏమిటి నీ విష్?' అన్నాడు బదులుగా.

'ఈ అనగా అనగాలు మీ స్వంతరచన కాదు కాపీరచన. ఎన్నోకథల్లో వున్నాయి నా చిన్నపుడు మా తాత చెప్పే కథలనుండి చూస్తున్నా ఈ అనగా—అనగా—'

'మరయితే ఏమిటనమన్నావ్—నగా—నగా అనమన్నావా ?'

'నాకు అభ్యంతరంలేదు అన్నట్టు. ఏమండీ—నగ అంటే జ్ఞాపకం వచ్చింది. నాకు వైజయంతీ నెక్లెస్ చేయిస్తానని మాటిచ్చారు—గుర్తుందా ?'

'ఛచ్చాం!' అనుకున్నాడు మొగుడు పక్షి! సరే—అవన్నీ మనవూరు వెళ్లాక—యిపుడు కథచెప్పనీ—

'నగా—నగా' అనబోయి సర్దుకుని 'గా—గా' అన్నాడు.

మంజుల గలగలా నవ్వింది.

'ఏం నవ్వుతున్నావు' సందేహంగా అడిగాడు.

'మీరు పాడబోతున్నారని'

'నేనా! పాట!'

'అవును గా—గా—అని!'

'ఛదా! అది పాటకాదు. కథప్రారంభం' నవ్వుతూ అన్నాడు మోహన్.

'అసలు కథ ప్రారంభించడానికి మరో తోవలేదా ?'

'ఎందుకు లేదూ —యిపుడు వస్తున్న కథలు చూడవా! ముందు తలవుండదు. చివర తోకవుండదు 'ఆమె కన్ను మూసింది' అని ప్రారంభిస్తాడు కథను ఒహాడు. తర్వాత కథంతా వెనక్కు నడిపిస్తాడు. అంటే కన్నుమూసినావిడ బాల్య దశ—ప్రేమ పీరియడ్—గృహిణిగా—వగైరాగా అన్నీ పూర్తయి తిరిగి మళ్లీ ఆమె కన్నుమూసిన దశకు చేరుకుంటాడు.'

'ఏమిటలంటి ఆ ఉదాహరణ!' నీరసంగా అంది మంజుల.

'ఏం—ఏమిటయింది' అర్థంకాక అడిగాడు మోహన్.

'కన్నుమూసిందని అంటే నాకు అదోలా వుంటుంది. ట్రాజెడీ కథలు నాకు నచ్చుతా యనుకోండి. కాని మనసంతా అదోలా అయిపోతుంది.'

'అది ట్రాజెడీకథ అని ఎలాపోల్చావు?'

'కన్ను మూసిందని మీరే చెప్తుంటే నేను పోల్చడమేమిటి ?'

'అహా—బాగానే వుంది. కన్ను మూసిందంటే నిద్రపోయిందని—'

'అలాంటి బిగినింగులు వద్దు బాబూ—గుండెలు పడిపోవడానికి—మీ అనగా—అనగానే కానిండి!'

'సరే అయితే—అనగా—అనగా—

'అది చెప్పేసారుగా— ఎన్నిసార్లు నత్తివానిలా అనగా, అనగా అంటారు అలా అనగా అనగా నాకు విసుగేస్తోంది.'

'సరే — అయితే అనగా అనగా మరి అనను. సరాసరి కథ చెప్పేస్తాను.

'ఊఁ!' అంది మంజుల.

'ఒక వూరిలో ముని వుండేవాడు'

'తప్పు తప్పు ముని వూరిలో వుండకూడదు'

'మరి ?'

'అడవిలో వుండాలి'

'సరే! అడవిలో వుండేవాడు'

'మళ్లీ ఆగాలి. కథ తెలుగు వారికి సంబంధించినదై వుండాలన్నాం. ముని సంస్కృతం మనిషి కుదరదు'

'లేదు మంజూ — ముని తెలుగువాడే తెలుగొచ్చు. బాగా మాట్లాడ్తాడు—కూడా! ఎన్నో పత్రికల్లో కథలు కూడా వ్రాసాడు.'

నవ్వుతూ ఒప్పుకుంది మంజుల.

'సరే! ముని వుండేవాడు ఒప్పుకున్నాను. తర్వాత—'

'తర్వాత—ఆ ముని తపస్సు నారంభించాడు.

'ఊరిలో తపస్సుచేస్తే— అది నిరాహార దీక్ష అయిపోతుంది. కాబట్టి అడవే మంచిది.'

'సరే — వుండేవాడు. ఆదివారం తప్ప మిగతారోజుల్లో నియమంగా తపస్సింగ్ చేసే వాడు.'


'మంజూపతీ!'

'ఏం—నా పతీ!'

'తమరు ఈ కథ నెన్నుకున్నదెందుకో పౌరాణిక చిత్రాలకు సెన్సారు నిబంధనలు తక్కువుంటాయనా ? తర్వాత రంభ వచ్చిందంటారు. మరి మీ వర్ణన ఆనకట్ట తెగిన నదిలా పరుగులు తీస్తుంది.'

'అబ్బెబ్బే—అలాంటిదేమీ లేదు రంభ పోనీ—రాదు. కథలో—వెంకమ్మ వస్తుంది సరేనా!'

'వెంకమ్మ బావుండదండి. చుట్ట నోట్లో! అయినా అది మన వూ



వుంటె యిప్పుడు ఎలా వస్తుంది ?'

'సరే—రాదు. హామీ యిస్తున్నాను.'

'అయితే సరే—చెప్పండి.'

'ముని తపస్సుచేయగా చేయగా ఏముయిం దంటే—'

'చిక్కిపోయాడు.'

'అదెలాగా వుండనుకో, ముని చిక్కితే కాని దేవుడు చిక్కడు కదా!

'అయితే ముని చిక్కాడు, తరువాత'

'తరువాత ఏముందీ - ఢీవ్—ఢీవ్'

మంజుల ఆశ్చర్యపోయింది. 'అదేమిటి? అలా అయిపోతున్నారు!'

'నేపథ్య వాయిద్యాలతో దేవుడు ప్రత్యక్షమయ్యాడు'

మంజుల గలగలా నవ్వింది. మోహన్ దేవుని పోజులో మొహం పెట్టాడు.

'ఏమిటి నీ కోరిక?' అని మునిని దేవుడు అడిగాడు.

'మంజూ పతీ!'

'ఏం నా పతీ!

'యిలా కథను పొడిగించడం బాగా లేదు సస్పెన్సు కోసం యిలా చేంతాడులా తీస్తే ఎలా కృష్టంగా వుండాలి.

'అంటే ఏం చేయాలి?'

'అక్కడ ముని తప్ప ఎవరూ లేరు కదా—దేవుడు మునిని కాక ఎవర్ని అడిగాడు. కాబట్టి—!!

'మునిని కట్! సరేనా—' మోహన్ అన్నాడు.

'సరే—కానీ......'

'ఏమిటి నీ సందేహం? ఇక్కడ చేపలు అమ్మబడును కథలా తయారవుతోంది.'

'అబ్బ అదేంటండీ ఆ మాటలు—నాకు చేపలంటే అసహ్యం. ఊఁ; కథ చెప్పండి.'

'సార్ కంచి వచ్చింది.' అన్నాడు డ్రైవరు కారునాపుతూ!

వాడు తెలుగులో మాట్లాడ్డం విని మంజుల ఆశ్చర్యపోయింది. తెగ సిగ్గుపడి పోయింది — తను మాటలన్నీ వినేసాడని. అందుకే రిటర్న్‌లో ఒక్కమాట కూడా మాట్లాడలేదు.

మోహన్ తనపై చేయివేస్తే సున్నితంగా తప్పించింది.

'... కోవెలలో బల్లిపాటేనా చేయి నన్ను అంటక పోవడానికి' అన్న మోహన్ మాటలకు మంజుల ఫక్కున నవ్వింది.

'కారు కంచికివెళ్లి వచ్చేసింది కాని కథ యింకా ప్రారంభంలోనే వుంది. ఎపుడు పూర్తయి కంచికి వెళ్తుందో ఆ పరమాత్మునికి—ఈ మంజులకే తెలుసు మోహన్ అన్నాడు ఆవలిస్తూ—

ప్రేగులు లెక్కపెట్టకుండానే.

—మంజుల గలగలానవ్వింది.—టాక్సీ యింకా స్పీడుగా పోయింది. ●




మీ చర్మమును పూర్తిగ సంరక్షించుకొనుటకు...సాధారణమగు చర్మవ్యాధులన్నిటిని తొలగించుటకు

మేలైనది ... సాటిలేనిది

బెంగాల్ కెమికల్స్

సల్ఫర్ సోప్

కాస్మటిక్ డివిజన్

బెంగాల్ కెమికల్

కలకత్తా - బొంబాయి - కాన్పూర్

డిల్లీ - మద్రాసు

ఓం! తత్! సత్!



సుఖ జీవిత సేవ

"సిద్ధ వైద్య మహిమ"

సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి గారి

'మేల్ మాయిల్ మందు'

(Regd)

దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పొట్టు, గజ్జి (చర్మసంబంధము) పొడలు గల చోట్ల తిముర్లు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పువడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తముతో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతి వేళ్ళు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదము నందు పల్లపు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వేళ్ళు తగ్గుట, ముక్కు సొట్టపడుట చూచుటకు వినుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.

1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 12/- తపాల ఖర్చు రు. 3.00

8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు. 6/- తపాల ఖర్చు రు. 2/-

సిద్ధ డాక్టర్

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

5/22, మేల్ మాయిల్ P.O., (N.A. Dt.)